Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 293
పేజీలు : 3

శనివారం 23.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఏసీబీకి పట్టుబడ్డ విద్యుత్ ఏడీఈ




**టీ మీడియా, మే 21, మెదక్ :** మెదక్ జిల్లా నర్సాపూర్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ముద్దం రమణా రెడ్డి ) లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలో చేపట్టిన కాంట్రాక్ట్ పనులకు సంబంధించిన రూ. 3 లక్షల 13,882 బిల్లుల మంజూరికి ఏడీఈ రూ.25 వేలు లంచంగా డిమాండ్ చేశారు.దీంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా శుక్రవారం మధ్యాహ్నం కార్యాలయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఏడీఈ వద్ద రూ. 25 వేలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, హైదరాబాద్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని ఏసీబీ అధికారులు వివరించారు.


## తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్న

# చోట్ల సెలవులు

## అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

- ఎండలు, వడగాలుల తీవ్రతపైసమీక్ష





**టీ మీడియా, మే22, అమరావతి బ్యూరో :** రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు నిరంతరం హెచ్చరికలు పంపాలని సూచించారు. ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించాలని దిశానిర్దేశం చేశారు.రాష్ట్రంలో తీవ్రస్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు, వడ గాల్పుల నేపథ్యంలో ప్రజారోగ్యం, వారి భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యవసర సమీక్ష నిర్వహించారు. తీవ్రస్థాయి ఎల్?నినో కారణంగా హీట్ వేవ్ తీవ్రత కూడా గణనీయంగా పెరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజలకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేలా రద్దీగా ఉన్న ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల చల్లని మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సీఎం స్పష్టం చేశారు.

### ప్రజల ప్రాణాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

వడగాలుల నుంచి ఎలా రక్షించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం సమాచారాన్ని చేరవేయాలని నిర్దేశించారు. ప్రజల ప్రాణాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఎండ తీవ్రత నేపథ్యంలో బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా ఉండాలని సూచించారు. ఈ అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్లు, మండల స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 1349 హీట్ షెల్టర్లు, చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. 446 ట్రాఫిక్ జంక్షన్లలో వాహనదారులు, పోలీసులకు నీడ కల్పించేలా ఏర్పాట్లు చేశామన్నారు. మరోవైపు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న మూగ జీవులు, పక్షులకు కూడా నీటి తొట్టెలు, మట్టి కుండలతో నీటిని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

### ఎక్కడా తాగు నీటి కొరత రాకూడదు

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా చూడాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. 2015లో బలమైన ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో 50.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డు అయ్యిందని, ఈ ఏడాదిలోనూ ఎల్ నినో ప్రభావంతో ఇప్పటి వరకూ 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు రాష్ట్రంలో నమోదు అయినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.గడిచిన మూడు రోజులుగా 45 డిగ్రీల నుంచి 48 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు సూచించారు. భూగర్భ జలాలు పెరిగితే పచ్చదనం పెరుగుతుందని తద్వారా తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి కొంత మేర ఉపశమన లభిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. అన్నమయ్య జిల్లానే దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని వెల్లడించారు. ఇతర జిల్లాలతో పోలిస్తే అన్నమయ్య జిల్లాలో తక్కువ ఉష్ణోగ్రత నమోదైందని స్పష్టం చేశారు. తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాల్లో హెచ్చరికలు, అప్రమత్తత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సమాచారం చేరవేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.వచ్చే వారం రోజుల పాటు నిత్యం ప్రజలను అప్రమత్తం చేసేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, పురపాలక, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### బయటికొస్తే మంటలు, ఇళ్లలోకి సెగలు

ఎండలతో రాష్ట్రం భగ్గుమంటోంది. ఇల్లు దాటి బయటకొస్తేనే కాదు ఇంటి లోపలా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోయాయి. నిప్పుల కుంపటి ముందున్నట్లు ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. 2 రోజులుగా పల్నాడు జిల్లా భగ్గుమంటోంది. రాష్ట్రంలోనే అత్యధికంగా పిడుగురాళ్లలో బుధవారం 47.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైతే గురువారం ఏకంగా 48.1 డిగ్రీలకు చేరింది. ఇదే జిల్లా అచ్చంపేటలోనూ 47.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సాయంత్రానికైనా వాతావరణం మారుతుందని ఆశిస్తున్న ప్రజలకు రాత్రయినా ఉక్కపోతలు తగ్గట్లేదు.

### తీవ్రమైన ఎండలు, వడగాలులు

ఇవాళ ప.గో.జిల్లా తణుకులో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు,అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో 44.7 డిగ్రీలు,పిడుగురాళ్లలో 43.8, సాలూరులో 42.4, విశాఖ రూరల్‌లో 42.1 డిగ్రీలు,15 జిల్లాల పరిధిలోని 67 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు,ఎల్లుండి 13 మండలాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం, ఉమ్మడి తూ.గో., ప.గో. జిల్లాల్లో 46-48 డిగ్రీలు నమోదయ్యే అవకాశం,ఉమ్మడి కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో 46-48 డిగ్రీలు నమోదయ్యే అవకాశం.ద్రోణి ప్రభావంతో రాయలసీమలో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం



## ఈదురుగాలులతో భారీ వర్షాలు

- జలమయమైన లోతట్టు ప్రాంతాలు

**టి మీడియా ,మే 22 , అనంతపురం :** ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. రాష్ట్రమంతా భానుడి భగభగలకు మండిపోతుంటే మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనంతపురం నగరంలో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి కొన్ని ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం దాదాపు గంట పాటు కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.కొన్ని ప్రాంతాల్లో మురుగు రోడ్డుపైకి చేరి వాహన రాకపోకలు స్తంభించాయి. విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో విద్యుత్ అధికారులు ఉదయాన్నే ఆయా ప్రాంతాలకు చేరుకొని మరమ్మతులు చేపట్టారు. నగరపాలక సంస్థ అధికారులు కూలిన చెట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. తీవ్ర ఎండలతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలకు రాత్రి కురిసిన వర్షం కాస్త ఉపశమనాన్ని కలిగించింది. అయితే ఎక్కడా ప్రాణ నష్టం జరగలేదు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలి రోడ్డుకు అడ్డంగా ఏర్పడ్డాయి.

### ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

తాడపత్రిలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గాలులకు భారీ చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో పట్టణంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారైన సీబీ రోడ్డులో పుట్లూరు రోడ్డు సర్కిల్ నుంచి కొత్త మార్కెట్ వరకు చెట్లు రహదారిపై పడటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించారు.నేలకొరిగిన చెట్లను తొలగించేందుకు ఫైర్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది రంగంలోకి దిగారు. ఫైర్ సీఐ మోహన్‌బాబు మాట్లాడుతూ గాలివాన కారణంగా పలుచోట్ల చెట్లు విరిగి పడటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందని అన్నారు. ట్రాఫిక్‌ను మళ్లించి చెట్ల తొలగింపు పనులు చేపడుతున్నామని తెలిపారు. మరో 2 గంటల్లో ట్రాఫిక్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని సీఐ చెప్పారు.

### ఎగిరిపోయిన ఇంటి పై కప్పులు

ఈదురు గాలులతో కూడిన వర్షానికి శ్రీ సత్యసాయి జిల్లా నంబులపూలకుంటలో ఇంటి పై కప్పులు ఎగిరిపోయాయి. గాలివాన ధాటికి కదిరి- రాయచోటి ప్రధాన రహదారిపై చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి. దీంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి పలు ప్రాంతాల్లో విద్యుత్?కు అంతరాయం ఏర్పడింది. ఇంటిపై కప్పులు ఎగిరిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### ఉరుములు, మెరుపులతో గాలివాన

నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలంలో వాతావరణం ఒక్కసారిగా మారడంతో ప్రజల ఆందోళన చెందుతున్నారు. పగలు భగ్గుమంటున్న ఎండ వేడి నుంచి ఉపశమనం కోసం ఎదురుచూస్తుంటే అకస్మాత్తుగా పెద్ద శబ్దంతో కూడిన ఉరుములు, మెరుపులతో గాలివాన బీభత్సం సృష్టించింది. దీంతో విద్యుత్ స్తంభాలు రోడ్లకు అడ్డంగా పడటం, నేలకొరిగిన చెట్లుతో రాకపోకలు స్తంభించాయి. విద్యుత్ సరఫరాతో ఆగిపోవడంతో గర్భిణీలు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న పొగాకు చెక్కులు తడిసి ముద్దయ్యాయి. దీంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు.

## అన్ని ప్రాజెక్టుల్లో ఉత్పత్తి ప్రారంభించాలి

2లో..

## విద్యా కమిషన్ చైర్మన్ పదవికి


- ఆకునూరి మురళిరాజీనామా



**టి మీడియా ,మే 22 ,హైదరాబాద్ బ్యూరో :** నాలుగు నెలల పదవీకాలం ఉండగానే తెలంగాణ విద్యా వర్గాలు,రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసేలా విద్యా కమిషన్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఇంకా నాలుగు నెలల పదవీకాలం మిగిలి ఉండగానే ఆయన తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఆయన రాజీనామా వెనుక గల కారణాలపై వివిధ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి కారణమా..?లేక వ్యక్తిగత కారణాల వల్లనా..?అనే అంశాలపై రాజకీయ వర్గాలు ఆసక్తిగా చర్చించుకుంటున్నాయి.ఆకునూరి మురళి రాజీనామాతో విద్యా కమిషన్ భవిష్యత్‌పై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.త్వరలోనే ఈ అంశంపై మరింత స్పష్టత వచ్చే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రపంచంలోటాప్ 50 వేడి నగరాలు ఇండియాలోనే..

- 11వ స్థానంలో జగిత్యాల




**టి మీడియా ,మే 22 ,హైదరాబాద్ బ్యూరో :** భారత దేశం ఎప్పుడూ లేనంతగా ఎండలతో అట్టుడికిపోతోంది. దేశంలో అనేక ప్రాంతాల్లో గరిష్ట స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శుక్రవారం కూడా భారీగా ఎండలు నమోదయ్యాయి. ఇక, తెలంగాణలోని జగిత్యాలలో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 43 డిగ్రీల ఎండలతో జగిత్యాల దేశంలోనే 11వ స్థానంలో ఉండటం విశేషం. ఉదయం ప్రపంచంలోనే అత్యధిక ఎండ (ఉష్ణోగ్రత) కలిగిన టాప్ 50 నగరాలు ఇండియాలోనే ఉన్నాయి.

వాతావరణం, ఉష్ణోగ్రతలు వంటి వాటిని పరిశీలించే ఏక్యూఐ డాటా ప్రకారం.. శుక్రవారం ఉదయం 10.50 గంటలకు అత్యధిక ఎండలు ఇండియాలోనే నమోదయ్యాయి. టాప్ 50 నగరాల్లో ఇతర దేశాలకు చెందిన ఒక్క నగరం కూడా లేదంటే దేశంలో ఏ స్థాయిలో ఎండలు మండిపోతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఉదయం పదకొండు గంటలకు ముందే ఒడిశాలోని బాలంగిర్‌లో అత్యధికంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మధ్యాహ్నం కూడా కాకముందే ఇలా అనేక చోట్ల గరిష్ట స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.రెండో స్థానంలో మహారాష్ట్రలోని చంద్రాపూర్ (44 డిగ్రీలు), మూడో స్థానంలో యూపీలోని ప్రయాగ్‌రాజ్ (44 డిగ్రీలు), నాలుగు, ఐదు స్థానాల్లో చత్తీస్‌గడ్‌లోని బిలాస్‌పూర్, మహాసముంద్ (44 డిగ్రీలు), ఆరవ స్థానంలో బిహార్‌లోని బుక్సర్ (44 డిగ్రీలు), ఏడో స్థానంలో చత్తీస్‌గడ్‌లోని దుర్గ్ (44 డిగ్రీలు), ఎనిమిదో స్థానంలో బిహార్‌లోని సాసారామ్ (43 డిగ్రీలు), తొమ్మిదో స్థానంలో చత్తీస్‌గడ్‌లోని భిలాయ్ (43 డిగ్రీలు), పదో స్థానంలో యూపీలోని మీర్జాపూర్ (43 డిగ్రీలు) నిలిచాయి. ఇక ఆ తర్వాతి స్థానంలో తెలంగాణకు చెందిన జగిత్యాల ఉంది.వాయువ్య భారతం నుంచి వేడిగాలులు వీయడం వల్ల ఈ పరిస్థితి తలెత్తుతోందని వాతావరణ నిపుణులు అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో కూడా దాదాపు 45 డిగ్రీల వరకు ఎండలు నమోదయ్యే అవకాశాలున్నాయని ఐఎండీ తెలిపింది. ఒడిశా, చత్తీస్‌గడ్ మీదుగా మధ్యప్రదేశ్.. అటు నుంచి యూపీ, బిహార్, హరియాణా, ఉత్తర ప్రదేశ్‌లకు వడగాల్పులు వీస్తున్నాయని ఐఎండీ వివరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఎండ ప్రభావానికి దూరంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు

- రక్షణలో మిసైల్ ఇంటర్‌సెప్టర్లు వినియోగించిన అమెరికా





**టి మీడియా ,మే 22 , ఢిల్లీ బ్యూరో :** అమెరికా-ఇరాన్ సంబంధాలు మరోసారి అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇరాన్‌కు చెందిన ఐఎస్ఎన్ఏ వార్తా సంస్థ ప్రకారం, రెండు దేశాలు ప్రస్తుతం పరోక్ష చర్చలు జరుపుకుంటున్నాయి. తుది ఒప్పందానికి సంబంధించిన రూపురేఖలను సిద్ధం చేసే దిశగా ఈ చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే రెండు పక్షాలు పరస్పరం సందేశాలు, డ్రాఫ్ట్ పత్రాలను మార్పిడి చేసుకుంటున్నాయని వెల్లడించింది.ఇరాన్‌కు చెందిన ఓ అధికారి అల్‌జజీరాకు ఇచ్చిన సమాచారం ప్రకారం, చర్చల్లో కీలక పురోగతి కనిపిస్తోందని, ఇరు దేశాలు ఒక అవగాహనకు చాలా దగ్గరగా ఉన్నాయని తెలిపాడు. అయితే తుది ఒప్పందం ఖరారవుతుందా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక హర్మూజ్ జలసంధి భద్రత, అంతర్జాతీయ నౌకాయాన పరిస్థితులపై కూడా ప్రత్యేక చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హోం మంత్రి మొహ్సిన్ నక్వీ ప్రస్తుతం ఇరాన్‌లో పర్యటిస్తూ పరిస్థితులను సమీక్షిస్తున్నట్లు సమాచారం.

### అమెరికా రక్షణ నిల్వలపై ఒత్తిడి

ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధ సమయంలో అమెరికా కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా ఇజ్రాయెల్ వైపు నిలిచి భారీ స్థాయిలో వైమానిక రక్షణ వ్యవస్థలను వినియోగించింది. అమెరికాకు చెందిన ప్రముఖ పత్రిక వాషింగ్టన్ పోస్ట్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ యుద్ధంలో అమెరికా తన అధునాతన మిసైల్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టర్లలో గణనీయమైన భాగాన్ని వినియోగించుకుంది. అమెరికా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఇజ్రాయెల్ రక్షణ కోసం 200కు పైగా థాడ్‌ఇంటర్‌సెప్టర్లు ప్రయోగించగా అదనంగా 100కు పైగా స్టాండర్డ్ మిసైల్-3, స్టాండర్డ్ మిసైల్-6లను మధ్యధరా సముద్రంలోని నౌకల నుంచి ప్రయోగించింది. దీంతో పెంటగాన్ వద్ద ఉన్న నిల్వల్లో దాదాపు సగం వరకు తగ్గిపోయినట్లు సమాచారం.ఇదే సమయంలో ఇజ్రాయెల్ మాత్రం 100లోపు యారో ఇంటర్‌సెప్టర్లు, సుమారు 90 డేవిడ్ స్లింగ్ వ్యవస్థలను మాత్రమే వినియోగించిందని అధికారులు తెలిపారు. వీటిలో కొన్ని యెమెన్, లెబనాన్ ప్రాంతాల నుంచి వచ్చిన తక్కువ స్థాయి దాడులను అడ్డుకునేందుకు ఉపయోగించారని పేర్కొన్నారు. ఈ గణాంకాలు అమెరికా-ఇజ్రాయెల్ రక్షణ భాగస్వామ్యానికి సంబంధించిన అసలు భారాన్ని బయటపెడుతున్నాయని సైనిక విశ్లేషకులు చెబుతున్నారు. స్టిమ్సన్ సెంటర్‌కు చెందిన కెల్లీ గ్రియెకో మాట్లాడుతూ, 'అమెరికానే ఎక్కువ రక్షణ బాధ్యతను మోయాల్సి వచ్చింది. ప్రస్తుతం అమెరికా వద్ద థాడ్ ఇంటర్‌సెప్టర్లు సుమారు 200 మాత్రమే మిగిలి ఉండవచ్చు' అని పేర్కొన్నారు.

### జపాన్, దక్షిణ కొరియాలో ఆందోళన

అమెరికా రక్షణ నిల్వలు తగ్గిపోవడం జపాన్, దక్షిణ కొరియా వంటి మిత్రదేశాల్లో కూడా ఆందోళన కలిగిస్తోంది. చైనా, ఉత్తర కొరియా ముప్పులను ఎదుర్కొనేందుకు ఈ దేశాలు అమెరికా భద్రతా హామీలపై ఆధారపడుతున్నాయి. ఇలాంటి సమయంలో అమెరికా నిల్వలు తగ్గిపోవడం భవిష్యత్ భద్రతపై ప్రభావం చూపవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక ఇజ్రాయెల్ తన రక్షణ వ్యవస్థల్లో కొన్ని నిర్వహణ కోసం తాత్కాలికంగా నిలిపివేయాల్సి వస్తోందని సమాచారం. ఒకవేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ ఇరాన్‌పై సైనిక చర్యలకు ఆదేశిస్తే ఈ ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

### ఇరాన్‌పై ట్రంప్ కఠిన వ్యాఖ్యలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఇరాన్‌పై కఠిన వైఖరినే కొనసాగిస్తున్నారు. "ఇరాన్‌కు అధిక స్థాయి యురేనియం నిల్వలు ఉండనివ్వం. అవి మాకు వస్తాయి. అవసరమైతే వాటిని ధ్వంసం చేస్తాం" అని వ్యాఖ్యానించారు. ఇరాన్ వివాదం త్వరలో ముగుస్తుందని, ఆ తర్వాత పెట్రోల్ ధరలు కూడా తగ్గుతాయని ట్రంప్ పేర్కొన్నారు. అలాగే హర్మూజ్ జలసంధి అంతర్జాతీయ నౌకాయానానికి పూర్తిగా తెరిచి ఉండాలని అమెరికా కోరుకుంటోందని చెప్పారు. "ప్రస్తుతం ఇరాన్ భారీ ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటోంది. మా అనుమతి లేకుండా ఏ నౌక కూడా ఇరాన్‌కు వెళ్లడం లేదు" అని ట్రంప్ తెలిపారు.

### పోలాండ్‌కు అదనపు సైన్యం

మరోవైపు యూరప్ భద్రతా వ్యవస్థలో భాగంగా పోలాండ్‌కు అదనంగా 5 వేల అమెరికన్ సైనికులను పంపనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. పోలాండ్ నూతన అధ్యక్షుడు కరోల్ నవ్రోకీ ఎన్నిక కావడంపై సంతోషం వ్యక్తం చేసిన ట్రంప్, ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. అయితే ఈ నిర్ణయం ముందస్తు సమాచారం లేకుండానే ప్రకటించడంతో పోలాండ్ అధికారులు, నాటో ప్రతినిధులు ఆశ్చర్యానికి గురయ్యారని పొలిటికో వెల్లడించింది. ఇటీవలే పోలాండ్‌కు పంపాల్సిన 4 వేల అమెరికన్ సైనికుల నియామకాన్ని పెంటగాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే.

### క్యూబాపై ట్రంప్ కొత్త వ్యూహం

ఇదిలా ఉండగా, క్యూబాపై కూడా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం క్యూబా తీవ్రమైన ఆర్థిక సంక్షోభం, విద్యుత్ కొరతను ఎదుర్కొంటోందని పేర్కొంటూ మానవతా దృక్పథంతో సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 'క్యూబా విఫలమైన దేశంగా మారింది. అక్కడ ప్రజలకు ఆహారం, విద్యుత్ కూడా అందడం లేదు. క్యూబన్- అమెరికన్లు తమ దేశాన్ని మళ్లీ అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నారు' అని ట్రంప్ పేర్కొన్నారు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో కూడా క్యూబా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం అక్కడి రాజకీయ, ఆర్థిక వ్యవస్థలు ప్రజలకు ఉపయోగపడడం లేదని అన్నారు. క్యూబాలో అస్థిర పరిస్థితులు ఏర్పడితే అది అమెరికా జాతీయ భద్రతపైనా ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ఇక 1996లో అమెరికన్ పౌరులు ప్రయాణిస్తున్న రెండు విమానాలపై జరిగిన దాడి కేసులో క్యూబా మాజీ అధ్యక్షుడు రౌల్ కాస్ట్రోపై అమెరికా అధికారికంగా కేసులు నమోదు చేయడం కూడా అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## టీ-నీట్ 100 శాతం లోపరహితంగా లక్ష్యం ధర్మేంద్ర ప్రధాన్

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్-

2లో..

# అన్ని ప్రాజెక్టుల్లో ఉత్పత్తి ప్రారంభించాలి

- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

**టి మీడియా ,మే 22 , అమరావతి బ్యూరో :** రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి సీఎం చంద్రబాబు కొత్త బాటలు వేశారు. రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడుల గ్రౌండింగ్‌ను సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని, 2028 డిసెంబరులోపు అన్ని ప్రాజెక్టుల్లో ఉత్పత్తి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త అధ్యాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. రాష్ట్రానికి వచ్చిన రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడులను వేగవంతం చేస్తూ, ఈ ఏడాది సెప్టెంబరు నాటికి ప్రాజెక్టుల గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### 2028 డిసెంబరుకల్లా ఉత్పత్తి ప్రారంభం

పర్యాటక, ఐటీ రంగాల నుంచి గ్రీన్ ఎనర్జీ వరకు అన్ని రంగాల్లోనూ 2028 డిసెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మంత్రంతో రాష్ట్ర యువతకు లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### మంత్రుల కమిటీతో సమీక్ష

విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలు, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎంఓయూల స్థితిగతులు, ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి నారా లోకేశ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 23 నెలల్లో రూ.21,64,258 కోట్ల విలువైన 756 ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని, వీటితో 21,20,567 ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.



282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం

ఇప్పటివరకు రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి మొత్తం 282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.4.32 లక్షల కోట్లు, 2025-26లో రూ.4.72 లక్షల కోట్లు, 2026-27లో ఈనెల వరకు రూ.2.39 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటిలో ఇప్పటికే 114 ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయ్యాయి. 2026 సెప్టెంబరు నాటికి అన్ని ప్రాజెక్టుల గ్రౌండింగ్ లక్ష్యంగా పనిచేయాలని సీఎం సూచించారు.

### మూడు రోజుల్లో 2 వేల ఎకరాల రిజిస్ట్రేషన్

పర్యావరణం సహా ఇతర అనుమతులు, విద్యుత్, నీరు, రహదారులు వంటి మౌలిక వసతులు, భూముల రిజిస్ట్రేషన్, స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సీఎం చెప్పారు. బీపీసీఎల్, ఇండోసోల్, శ్రీ సిటీ ఫేజ్-×× వంటి ప్రాజెక్టులకు భూసేకరణ వేగంగా కొనసాగుతోందని అధికారులు వివరించారు. బీపీసీఎల్ ప్రాజెక్టుకు అవసరమైన 3 వేల ఎకరాల్లో 2 వేల ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ కేవలం మూడు రోజుల్లో పూర్తి చేశామన్నారు.

### సింగిల్ పోర్టల్ డ్యాష్‌బోర్డు

ప్రాజెక్టుల గ్రౌండింగ్, అనుమతులు, ఉద్యోగాల కల్పనపై సింగిల్ పోర్టల్‌లో డ్యాష్‌బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. భూ కేటాయింపుల్లో తొలుత పర్యాటక ప్రాజెక్టులకు, ఆ తర్వాత ఐటీ కంపెనీలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. టూరిజం, ఐటీ ప్రాజెక్టులకు మల్టీపర్పస్ భవనాల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

### గోవా ప్లస్'గా సూర్యలంక

సూర్యలంక బీచ్ ఫ్రంట్‌ను 'గోవా ప్లస్'గా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేయాలని, బాపట్ల బీచ్‌కు త్వరలో మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 21 ప్రధాన ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం ప్రాజెక్టు వేగంగా చేపట్టాలన్నారు. ఐటీ ప్రాజెక్టులు 18 నెలల్లో కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని స్పష్టం చేశారు.

### 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యం

సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ తయారీ ప్రాజెక్టులను ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు. ట్రాన్స్‌మిషన్‌తో పాటు సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని, 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలన్నారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు.

### ఫుడ్ ప్రాసెసింగ్, షిప్ బిల్డింగ్‌పై ఫోకస్

2027 డిసెంబరు నాటికి 46 ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు ఉత్పత్తి ప్రారంభించేలా పారిశ్రామికవేత్తలతో నిరంతరం సంప్రదింపులు చేయాలన్నారు. షిప్ బిల్డింగ్ సెంటర్, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పారు.

### పర్యావరణ హిత టెక్నాలజీ వాడాలి

ప్రాజెక్టుల్లో పర్యావరణ హిత టెక్నాలజీ వినియోగించాలని సీఎం సూచించారు. తీర ప్రాంతాల్లో కాలుష్య కారకాలను సముద్రంలోకి విడిచిపెట్టకుండా చూడాలన్నారు. సూర్యలంక, నెల్లూరు మైపాడు బీచ్‌ల్లో పరిశుభ్రత పాటించాలని హెచ్చరించారు.

### ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ యాక్ట్

పరిశ్రమలకు ఎస్క్రో ఖాతా ఏర్పాటులో త్వరితగతిన కార్యాచరణ చేపట్టాలని, ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ యాక్ట్ వెంటనే అమల్లోకి తేవాలని ఆదేశించారు. ఉత్పత్తుల నాణ్యత, ప్రొడక్ట్ పర్ఫెక్షన్‌పై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలన్నారు.

### ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ

పరిశ్రమల గ్రౌండింగ్ వేగవంతం కోసం మంత్రుల కమిటీ కృషి చేస్తుండగా, విదేశాల నుంచి వచ్చే పెట్టుబడుల వివరాలను ఈడీబీ సేకరిస్తోంది. అన్ని శాఖల పెండింగ్ అంశాల పరిష్కారానికి ఐటీ పోర్టల్ అభివృద్ధి చేశారు. మంత్రి లోకేశ్ నేతృత్వంలోని కమిటీ ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహిస్తోంది. ప్రాజెక్టుల వేగవంతమైన గ్రౌండింగ్ కోసం ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## 9 మందిని బహిష్కరించిన అగ్రవర్ణాలు

- కలెక్టర్కు ఫిర్యాదు చేసిన స్పందన లేదని ఆరోపణ



**టీ మీడియా , మే 22, వనపర్తి బ్యూరో :** 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ కులం పేరుతో దూషిస్తూ బీసీ,ఎస్సీ, ఎస్టీల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తున్న అగ్రకులాలు, గ్రామంలో నిర్వహించే పోచమ్మ గుడి, ధ్వజస్తంభం ప్రతిష్ట, బొడ్రాళ్ళ ప్రతిష్ట ఉత్సవాల్లో గ్రామంలో ఉండే తొమ్మిది కుటుంబాలను పండుగలో పాల్గొనవద్దు,పండుగకు చందాలు ఇవ్వవద్దని అగ్రకులాల షరతు. ప్రజా పాలనలో కలెక్టర్కు ఫిర్యాదు చేసిన స్పందించని వనపర్తి జిల్లా కలెక్టర్. పూర్తి వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం, బలిజపల్లి గ్రామంలో త్వరలో జరుగబోయే పోచమ్మగుడి, ధ్వజస్తంభం ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాల్లో గ్రామానికి చెందిన 9 మంది ఎస్సీ,ఎస్టీ, బీసీ ప్రజలు ఉత్సవాల్లో పాల్గొనకుండా దౌర్జన్యంగా, ఏకపక్షంగా అగ్రకుల నాయకులు భహిష్కరించారు.వద్యవత్ నరేష్ తండ్రి రాములు, రమేష్ గౌడ్ తండ్రి పకీరయ్య గౌడ్గ్రామానికి చెందిన ఏడుగురుపై గ్రామ పంచాయతి గ్రామ సభలో బలిజపల్లి గ్రామంలో పోచమ్మగుడి, ద్వజస్థంబం ప్రతిష్ట, బొడ్రాయిల ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహించాలని తీర్మాణించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటిని ఎన్నుకోవడం జరిగింది.అయితే ఇట్టి ఉత్సవాలలోవద్యావత్ నరేష్, రమేష్ గౌడ్ లతో పాటు మరో 7 గురునిపాల్గొనవద్దని, వారివద్ద నుండి ఎలాంటి విరాళాలు సేకరించకూడదని ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారుకారణం అడుగగా ఈ క్రింది విషయాలను ప్రస్తావించారు.గతంలో రెండు గ్రామాలు ఒకే గ్రామపంచాయతిగా వున్నవాటిని బలిజపల్లి, జంగమాయపల్లి గ్రామాలు వేరు వేరు గ్రామ పంచాయతీలుగా చేసినందున అట్టి రెండు గ్రామాలను కలిపి నూతన మండల కేంద్రంగా కావాలని మేము ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. దీనితో అట్టి విషయముపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది.పైతెలిపిన గ్రామస్థులకు, కమిటికి ఈ విషయము నచ్చక వారిపై కక్ష్యగట్టి ఉత్సవాల్లో పాల్గొనకుండా చేస్తున్నారు. ఈ విషయంపై శుక్రవారం ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల ఆధ్వర్యంలో బలిజపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ విషయంపై మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ మాపై అగ్రకుల గ్రామ బహిష్కరణ కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు. ఎమ్మెల్యే మెగా రెడ్డి గెలవడానికి మేము ఎంతో కృషి చేశాము కానీ ఈరోజు మమ్ములను కుల బహిష్కరణ చేసిన ఇంతవరకు నోరు మెదపడం లేదు. అధికార పార్టీ అయినా మా పైన ఇంత జరుగుతున్న కూడా ఎమ్మెల్యే స్పందించకపోవడం చాలా బాధాకరం నేను గతంలో రెండుసార్లు జంట గ్రామాలకు సర్పంచ్ గా పనిచేసిన జెడ్పిటిసి గా పనిచేసిన ఎమ్మెల్యేగా గెలుపుకు గ్రామంలో ప్రధాన పాత్ర పోషించిన నాకే ఈరోజు ఇంత జరుగుతూ ఉంటే ఎమ్మెల్యే స్పందించకపోవడం చాలా బాధాకరం. నాకే ఇలా ఉంటే సాధన ప్రజల పరిస్థితి ఏంటని ఆలోచించాలన్నారు.ఊరు బాగు కోసం మేము కష్టపడుతుంటే మాపై దాడులు చేసి కొట్టడం, బహిష్కరించడం ఏంటని అన్నారు. ఇంత చేసిన వారి పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే ధర్నా పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ధర్నా రోడ్డుపై నిర్వహించడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసిఅరెస్టు చేయడం జరిగింది. ఇలాంటి అక్రమ అరెస్టులకు మేం భయపడే ప్రసక్తే లేదని మాకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్ మాజీ సర్పంచ్, జెడ్పిటిసి, నరేష్ నాయక్ వార్డు మెంబర్, రాచాల యుగంధర్ గౌడ్ బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు, కొమ్ము చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, చీర్ల చందర్, బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్, కిషన్ నాయక్,బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి,ఎండి మైముద్ అధ్యక్షుడు, రాములు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## మూడు కార్పొరేషన్లకు రూ.5,681 కోట్లు

- వరంగల్‌లో తీరనున్న డ్రైనేజీ కష్టాలు



**టి మీడియా ,మే 22 , వరంగల్ :** అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీమ్ కింద తెలంగాణలో రూ.5,681.04 కోట్లతో చేపట్టే మూడు ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. దేశవ్యాప్తంగా మొత్తం 17 ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, రాష్ట్రానికి సంబంధించి ఖమ్మం-వరంగల్-కరీంనగర్ గ్రోత్ కారిడార్‌తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య పనులు, కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పలు ప్రాజెక్టులు ఇందులో ఉన్నాయి. ఇందులో 50 శాతంనిధులుహడ్కోద్వారాసమకూర్చుతుండగా, మిగతా వాటిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతంలో మళ్లీ చెరి సగం చొప్పున (అంటే 25:25) పంచుకోనున్నాయి. ఈ మేరకు కేంద్ర గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రూపంలో సమాచారం ఇచ్చింది. దీంతో ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జోరుగా ఊపందుకోనున్నాయి.అర్బన్ ఛాలెంజ్ ఫండ్? కింద ప్రతిపాదనలు పంపాల్సిందిగా కేంద్ర గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు గతంలో కోరింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3 ప్రాజెక్టులకు ప్రతిపాదనలు పంపింది.రాష్ట్రానికి సంబంధించి ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో ఎంతోకాలంగా వరంగల్ ప్రజలు ఎదురుచూస్తున్న భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టు అత్యంత ప్రధానమైంది. రూ.4,674.6 కోట్లు ఖర్చయ్యే ఈ ప్రాజెక్టులో కేంద్రం తన వాటాగా రూ.1,168.65 కోట్ల నిధులను భరించనుంది. వరంగల్‌లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షాకాలంలో అనేక సమస్యలు గత ఐదేళ్లుగా తీవ్ర స్థాయిలో ఉత్పన్నమవుతున్నాయి.సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా వరంగల్‌లో పర్యటన చేసి అండర్? గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని మాట ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలు ఫలించి ఇప్పుడు వరంగల్ కార్పొరేషనకు భారీగా నిధులు మంజూరు అయ్యాయి.

### సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

అలాగే ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్ల పరిధిలో వివిధ కార్యకలాపాల పర్యవేక్షణకు అత్యాధునిక కమాండ్ కంట్రోల్‌రూం కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించారు. ఆయా కార్పొరేషన్ల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు పోలీసులు ఏర్పాటుచేసిన వాటిని కూడా ఈ సెంటర్‌కు కనెక్ట్? చేస్తారు. తద్వారా ట్రాఫిక్ సమస్యను పర్యవేక్షించడం, ఏదైనా విపత్తు తలెత్తినప్పుడు వివిధ శాఖల సిబ్బందికి వేగంగా అవసరమైన మార్గదర్శనం చేయడానికి సులభం అవుతుంది. ముఖ్యమైన ప్రాంతాల్లో ఎల్?ఈడీ స్క్రీన్?లు, మైక్‌లు ఏర్పాటుచేసి అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమైన సూచనలు చేస్తారు. ఈ మేరకు రూ.166.44 కోట్లతో ఖమ్మంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించేందుకు పంపిన ప్రతిపాదనలను ఆమోదించిన కేంద్రం తనవాటాగా రూ.41.61 కోట్ల నిధులను భరించనుంది.కరీంనగర్ కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ ఆధునికీకరణకు రూ.80 కోట్లు, డ్రైనేజీల మరమ్మతులు, పునరుద్ధరణకు రూ.130 కోట్లు, రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, స్కైవాక్, ఫుట్ ఓవర్ వంతెనల నిర్మాణానికి రూ.630 కోట్లతో రూపొందించిన ప్రాజెక్టుకు కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందులో రూ.210 కోట్ల నిధులను భరించనుంది.

## జనగణన : కొండలు, గుట్టలు, వాగులు దాటి

### - 18 కిలోమీటర్లు నడిచి

**టి మీడియా ,మే 22 , ములుగు :** తెలంగాణ సరిహద్దు ప్రాంతం ములుగు జిల్లాలోని దట్టమైన కర్రెగుట్టల్లో కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దాటి ఎన్యుమరేటర్లు 18 కిలో మీటర్లు కాలినడకన వెళ్లి జనగణన చేశారు. వాజేడు మండలంలోని పెనుగోలు ఊరుకు వెళ్లాలంటే కాలినడక తప్ప ఎలాంటి రోడ్డు, రహదారి, రవాణా సదుపాయాలు లేవు. మూడు కొండలు, మూడు వాగులు దాటి తప్పకుండా వెళ్లాల్సిందే.ప్రస్తుతం జనగణన మొదటి విడత లెక్కింపు ప్రక్రియ జరుగుతోంది. ఎన్యుమరేటర్ సోడి రాంబాబు, సూపర్‌వైజర్ నూనావత్ శ్రీకాంత్ గురువారం ఉదయం నడుచుకుంటూ బయలుదేరి వెళ్లారు. ఆ పెనుగోలు గ్రామంలోని పది కుటుంబాల్లోని 32 మంది వివరాలను సేకరించి నమోదు చేశారు. రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో తిరిగి ములుగు మండల కేంద్రానికి సురక్షితంగా చేరుకున్నారు.

### జూన్ 9వ తేదీ వరకు డెడ్‌లైన్

జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం మొదటి విడత ఇళ్ల లెక్కింపు, మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నెల 11న కార్పొరేషన్లలో డివిజన్లు, మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ప్రక్రియ ప్రారంభించారు. ఈ ప్రక్రియ జూన్ 9వ తేదీ వరకు పూర్తి కావాల్సి ఉంటుంది. జనగణనలో భాగంగా ఎన్యుమరేటర్లు మొదటి నాలుగైదు రోజులు ఇంటి నంబర్లు, సరిహద్దులను గుర్తిస్తున్నారు. ఆ తర్వాత నుంచి ప్రతి ఇల్లు తిరుగుతూ వివరాలను మొబైల్ యాప్‌లో ఎంటర్ చేస్తున్నారు.



ఒక్కో డివిజన్‌లో ఆరు నుంచి 9 మంది ఎన్యుమరేటర్లు డ్యూటీలు నిర్వర్తిస్తున్నారు.

### ఉదయం, సాయంత్రం గణన

రాష్ట్రంలో మండుతున్న ఎండలు, విపరీతమైన వేడి గాలులతో జనగణన చేసే ఎన్యుమరేటర్లకు ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. ఉదయం, సాయంత్రం వేళలో జనాభా లెక్కలు చేసేందుకు ప్రతి ఇల్లు తిరుగుతున్నారు. సుమారు 25 శాతం మేర వివరాలను నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియకు మరో 15 రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో అత్యధిక ఇళ్లను తిరిగేందుకు అధికార యంత్రాంగం ప్రణాళికలు చేసుకుంటోంది. పర్యవేక్షకులు కూడా వారి వెంటే వస్తున్నారు.

### ఇంటి నంబర్లు లేకపోవడంతో అయోమయం

కొన్ని ప్రాంతాల్లో ఇంటి నంబర్లు కనిపించకపోవడంతో ఎన్యుమరేటర్లు అవస్థలు పడుతున్నారు. కొన్ని చోట్ల పాత, కొత్త ఇంటి నంబర్లు రాసి ఉండటంతో కన్?ఫ్యూజ్? అవుతున్నారు. ఇంటి యజమానులను అడిగినా వివరాలు ఇవ్వడానికి వారు ఆసక్తి చూపడం లేదంటున్నారని చెబుతున్నారు. మరికొందరు రేపు, మాపు అంటూ తిప్పుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో ఇంటి వివరాలను నమోదు చేసుకోవడానికి ఎక్కువ సమయం పడుతుండగా రోజు వారీ లక్ష్యం గణనీయంగా తగ్గుతుంది.

### వివరాలు ఇస్తే త్వరగా పూర్తి

ఎన్యూమరేటర్లకు కొంతమంది ఇంటి యజమానులు ఏ మాత్రం సహకరించడం లేదు. మొత్తం ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉండగా అవన్నీ ఎందుకంటూ వారినే లక్ష్యంగా చేసుకుని నిలదీస్తున్నారు. సమాధానాలు నమోదు చేసుకోవడానికి సిబ్బందికి నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సెల్ఫ్ ఎన్యురేట్ చేసుకున్న వారు ఐడీ నంబర్? చెబుతుండటంతో కొద్ది నిమిషాల్లో ప్రక్రియ పూర్తవుతోంది. జనాభాతోపాటు వారి ఆర్థిక స్థితిగతులను కూడా పక్కాగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇంటింటా తిరిగే ఎన్యుమరేషన్ సిబ్బందికి వివరాలు అందించి సహకరించాలని సెన్సస్ ఉన్నతాధికారులు కోరుతున్నారు.

### 12 లక్షల ఇళ్లు జాబితాలోకి

తెలంగాణలో ఇప్పటి వరకు 12.62 లక్షల ఇళ్లను లిస్టింగ్ చేసి, వాటిలోని 50 లక్షల మంది కుటుంబ సభ్యుల పేర్ల సంఖ్యను నమోదు చేసుకున్నట్లుగా జనాభా లెక్కల అధికారులు చెబుతున్నారు. ఆయా ఇళ్లలో ప్రస్తుతానికి కుటుంబ పెద్ద పేరు, మిగతా సభ్యుల సంఖ్యను మాత్రమే నమోదు చేసుకుంటున్నట్లుగా సిబ్బంది వివరించారు.

## రీ-నీట్ 100 శాతం లోపరహితంగా లక్ష్యం ధర్మేంద్ర ప్రధాన్

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్-



**టీ మీడియా, మే 22,ఢిల్లీ బ్యూరో :** జూన్ 21న దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించనున్న నీట్-యూజీ ప్రవేశ పరీక్షను ఎలాంటి తప్పులు, అక్రమాలకు తావులేకుండా 100 శాతం పారదర్శకంగా నిర్వహిస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. పేపర్ లీకేజీల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఒక విద్యా సదస్సులో ఆయన మాట్లాడారు.ప్రతిభ గల విద్యార్థుల సీట్లను దొంగిలించడానికి చూస్తున్న "పరీక్షల మాఫియా" ఆటలు సాగనివ్వమని మంత్రి హెచ్చరించారు. ఇందుకోసమే ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. అలాగే, మే 3న జరిగిన మొదటి పరీక్ష రద్దు కావడం వల్ల దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు తీవ్రమైన మానసిక వేదనను గురయ్యారని, వారి బాధను ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకుందని మంత్రి అన్నారు. లీక్? ఘటనపై తాము విమర్శలను, సవాళ్లను ఎదుర్కొంటున్నామని చెప్పారు. కానీ ఈ వ్యవస్థను సరిదిద్దడం తమ బాధ్యత అని, సమస్యను చూసి కళ్లు మూసుకుని పక్కకు తప్పుకోవడం తమ విధి కాదని ఆయన అన్నారు.

ఒక్క విద్యార్థి కూడా సీటు కోల్పోకూడదు'

ఇదిలా ఉండగా, వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3న నిర్వహించిన 'నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ టెస్ట్' (అండర్ గ్రాడ్యుయేట్) పరీక్షను లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఎన్?టీఏ రద్దు చేసింది. ఈ వ్యవహారంపై 'సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్' (సీబీఐ) దర్యాప్తు జరుపుతోంది. ఇప్పటివరకూ ఈ కేసులో ఢిల్లీ, జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పుణె, లాతూర్, అహిల్యానగర్ ప్రాంతాల నుంచి మొత్తం 10 మంది నిందితులు అరెస్టయినట్లు తెలిసింది. అలాగే జూన్ 21న పునఃపరీక్ష నిర్వహించడానికి షెడ్యూల్ ఖరారు అయ్యింది. అయితే, పరీక్షల నిర్వహణలో లోపాలు జరిగినట్లు గుర్తించిన తర్వాతే పరీక్షను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. విద్యా వ్యవస్థలో అవకతవకలకు పాల్పడేవారు, పరీక్షల మాఫియా పన్నిన కుట్రల కారణంగా, ఒక్క విద్యార్థి కూడా సీటు కోల్పోకూడదని తాము భావించామని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ పనితీరుపై వస్తున్న విమర్శలను అంగీకరించామని, అయితే ఈ సవాలును ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

మా వ్యవస్థ ద్వారా పేపర్ లీక్ కాలేదు'

ఇక, నీట్-యూజీ ప్రశ్న పత్రం లీక్? ఆరోపణలపై జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ (డీజీ) అభిషేక్ సింగ్ స్పందించారు. తమ వ్యవస్థ ద్వారా పేపర్? లీక్ కాలేదని ఆయన పేర్కొన్నారు. గురువారం పార్లమెంటరీ స్థాయీ సంఘం ఎదుట ఎన్‌టీఏ అధికారులు హాజరవ్వగా, పరీక్షల వ్యవస్థను బలోపేతం చేసేందుకు చేపట్టిన చర్యలపై అధికారులను పలువురు ఎంపీలు ప్రశ్నించారు. పేపర్ లీక్‌పై కూడా వారు ప్రశ్నలు సంధించారు. ఆ సమయంలో తమ వ్యవస్థ ద్వారా పేపర్? లీక్? కాలేదని సింగ్ వివరణ ఇచ్చారు. అలాంటప్పుడు ఎలా లీకైందని మళ్లీ నిలదీయగా, దీనిపై సీబీఐ దర్యాప్తు జరుపుతోందని ఆయన బదులిచ్చారు. దర్యాప్తు నివేదికను తమ ముందుంచాలని కొందరు ప్రతిపక్ష ఎంపీలు డిమాండు చేయగా, సీబీఐ స్వతంత్ర సంస్థ అని, దాని పనిని అడ్డుకోవద్దని స్థాయీ సంఘంలోని బీజేపీ ఎంపీలు సూచించారు. అలాగే, భవిష్యత్ పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఎన్‌టీఏలో సిబ్బంది కొరతపై స్థాయీసంఘం ప్రశ్నలు సంధించింది. సమావేశానంతరం కమిటీ ఛైర్‌పర్సన్ దిగ్విజయ్ సింగ్ మాట్లాడుతూ, కమిటీ చర్చించిన విషయాలను వెల్లడించలేమని ఆయన అన్నారు.



## విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**టీ మీడియా, మే 22, ఆత్మకూరు:** వనపర్తి జిల్లాలో అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ వాణి హై స్కూల్ ఆత్మకూర్ విద్యార్థులు సి.దీప్తి (579/600),ఎస్.కె.బోజుడు (575/600) విద్యార్థులను సత్కరించి,సర్టిఫికెట్ బహుమతి ప్రధానోత్సవంతో అభినందించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ,జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని.వనపర్తి జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో విద్యా వారోత్సవాలు 2026,విద్యా విజయోత్సవ కార్యక్రమంలో 2026 ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన జిల్లా, మండల టాపర్ లను సత్కరిస్తూ, అభినందించిన జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాధికారి.ఈ సందర్భంగా శ్రీ వాణి హై స్కూల్ ఆత్మకూరు విద్యార్థులను జిల్లాలో అత్యుత్తమ మార్కులు సాధించినందుకుగాను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని గారు విద్యార్థులను సత్కరించి, సర్టిఫికెట్ బహుమతి ప్రధానోత్సవంతో అభినందించారు. కార్యక్రమంలో నరేంద్ర కుమార్ (డిఐఈఓ),మదిలేటి (డిసిఇబి),గణేష్ కుమార్ (ఎసిఇజి) పాల్గొన్నారు.ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ వాణి హై స్కూల్ విద్యార్థులను,వారికి సహకరించిన పాఠశాల అడ్వైజర్ టి.జే విశ్వేశ్వర్, ప్రిన్సిపల్ లతా , గంగాధర్ ,ఉపాధ్యాయులన విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు వారందరికీ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ట్విషా శర్మ మృతి కేసు

### - కోర్టులో లొంగిపోయిన భర్త



**టీ మీడియా, మే 22,ఢిల్లీ బ్యూరో :** మధ్యప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన నోయిడా నటి ట్విషా శర్మ మృతి కేసులో కీలక పరిణామం జరిగింది. ట్విషా మృతదేహానికి మరోసారి పోస్టుమార్టం చేయాలని మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ట్విషా మృతదేహానికి రెండోసారి పోస్టుమార్టం చేయాలని ఆమె కుటుంబం దిగువ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా వారి అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో వారు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం మరోసారి పోస్టుమార్టం చేయాలని ఆదేశించింది. ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులతో పోస్టుమార్టం జరిపించాలని కోర్టు వెల్లడించింది. అయితే ఈ ప్రక్రియ అంతా భోపాల్‌లోనే జరుగుతుందని పేర్కొంది. ఎయిమ్స్ వైద్యులను ప్రత్యేక విమానంలో భోపాల్‌కు రప్పించి, వీలైనంత త్వరగా రెండో పోస్టుమార్టం చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. మోడల్, నటి ట్విషా శర్మ మృతి కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు, ఆమె భర్త సమర్థ్ సింగ్ లొంగిపోయాడు. గత పదిరోజులుగా పరారీలో ఉన్న సమర్థ్, ఇవాళ జబల్‌పూర్ జిల్లా కోర్టులో లొంగిపోయాడు. మధ్యప్రదేశ్ హైకోర్టులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్న గంటవ్యవధిలోనే సమర్థ్ లొంగిపోయాడు.

### కేసును సీబీఐకి అప్పగించిన ప్రభుత్వం

ఈ కేసును మధ్యప్రదేశ్ ప్రభుత్వం సీబీఐకి అప్పగించింది. కేసు దర్యాప్తును సీబీఐకి బదిలీ చేస్తూ మధ్యప్రదేశ్ హోంశాఖ కార్యదర్శి కృష్ణవేణి దేశావతు అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. మే 12వ తేదీన భోపాల్‌లోని కటారా హిల్స్ ప్రాంతంలో ఉన్న తన అత్తవారింట్లో 33 ఏళ్ల ట్విషా శర్మ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. అదనపు కట్నం కోసం అత్తమామలు వేధించడం వల్లే తమ కుమార్తె ప్రాణాలు కోల్పోయిందని ట్విషా తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అయితే, ట్విషా శర్మకు డ్రగ్స్ అలవాటు ఉందని, ఆ కారణం వల్లే ఆత్మహత్య చేసుకుందని ఆమె అత్తవారింటి సభ్యులు వాదిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన భోపాల్ పోలీసులు ట్విషా భర్త సమర్థ్ సింగ్, అత్త గిరిబాల సింగ్‌లపై భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద కేసులతో పాటు కట్న వేధింపుల నిరోధక చట్టం కింద ఎఫ్?ఐఆర్? నమోదు చేశారు.

# డిప్యూటీ కలెక్టర్ నివాసాల్లో ఏసీబీ సోదాలు

- 8 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాహా!



**టి మీడియా ,మే 22 ,హైదరాబాద్ బ్యూరో :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ నివాసాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. ఆయనకు చెందిన 7 ఇళ్లలో ఏసీబీ ఏకకాలంలో తనిఖీలు చేస్తోంది. ఆయనపై ఆదాయానికి మించి ఆస్తుల అంశంలో కేసు నమోదు చేశారు. దీంతో వంశీమోహన్ బంధువులు, సన్నిహితుల కార్యాలయాల్లో సోదాలు జరుగుతున్నాయి. శేరిలింగంపల్లి, హైదరాబాద్?కు సమీపంలోని ఇతర కమర్షియల్ ప్రాంతాల్లో వంశీ మోహన్ ఆర్డీవోగా పని చేశారు.

### 10 ప్లాట్లు గిఫ్ట్ డీడ్

వంశీమోహన్ భారీగా ప్రభుత్వ భూములు కాజేసినట్లు ఆయనపై పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాల ప్రభుత్వ భూమి కాజేసినట్లు చెబుతున్నారు. ఆ భూములను ముందుగా తన మామ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి అనంతరం ఓ రియల్టర్‌కు ధారాదత్తం చేశారు. దానికి బహుమానంగా 10 ప్లాట్లు గిఫ్ట్ డీడ్ చేయించుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నాయని ఏసీబీ గుర్తించింది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# యువతి కోసం నడిరోడ్డుపై వీరంగం

- థార్ జీప్‌లతో ఢీకొట్టుకున్న చిన్ననాటి స్నేహితులు



**టి మీడియా ,మే 22 , విజయవాడ :** వారిద్దరూ చిన్ననాటి నుంచి ప్రాణ స్నేహితులు. ఓ యువతి వ్యవహారంలో మనస్పర్థలు తలెత్తడంతో నడిరోడ్డుపై వాహనాలతో ఢీకొట్టుకునే వరకు వెళ్లింది. పగ, కసి చల్లారక కిందికి దిగి కలియబడ్డారు. ఫ్యాక్షన్ సినిమాలోని పతాక సన్నివేశాలకు ఏమాత్రం తీసిపోని ఈ ఘటన విజయవాడ గురునానక్ కాలనీ హైటెన్షన్ రోడ్డులో తీవ్ర కలకలం రేపింది. సినీ పతాక సన్నివేశాన్ని తలపిస్తూ నడిరోడ్డుపై 2 థార్? జీపులు ఒకదానికొకటి బలంగా ఢీకొట్టుకుంటూ బీభత్సం సృష్టించాయి. చిన్ననాటి ప్రాణ స్నేహితులే శత్రువులుగా మారి, ఒకరి ప్రాణాలు తీసేంత కసితో ప్రవర్తించిన తీరు స్థానికులను భయాందోళనలకు గురిచేసింది.పోలీసుల కథనం ప్రకారం తాడిగడపకు చెందిన రోహిత్, భారతీనగర్‌కు చెందిన బొల్లా ఓమ్ చిన్నప్పటి నుంచి స్నేహితులు. అయితే, ఒక యువతి వ్యవహారంలో గత కొంతకాలంగా వీరి మధ్య తీవ్ర మనస్పర్థలు తలెత్తాయి. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఫోన్లలో సవాళ్లు, ప్రతిసవాళ్లు నడిచాయి. గురువారం రాత్రి గురునానక్ కాలనీ పరిధిలోకి చేరుకున్న ఇద్దరు యువకులు తమ 'థార్' వాహనాలతో బరితెగించారు. ఎదురెదురుగా వస్తూ ఒకరి వాహనాన్ని మరొకరు అత్యంత వేగంతో, పగతో బలంగా ఢీకొట్టుకున్నారు. అలా ఢీకొట్టుకుంటూనే దాదాపు 100 మీటర్ల మేర రోడ్డుపై ఈడ్చుకెళ్లారు. వాహనాల టైర్లు ఊడిపోయేలా సాగిన ఈ రౌడీయిజం చూసి అటుగా వెళ్తున్న వాహనదారులు భయంతో పరుగులు తీశారు.అంతటితో ఆగకుండా, వాహనాల నుంచి కిందికి దిగిన ఓమ్, అతని అనుచరులు ఇనుప రాడ్లు, కర్రలతో రోహిత్ జీపు అద్దాలను పగలగొట్టి ధ్వంసం చేశారు. ఘర్షణ సమయంలో ఒకరి వాహనంలో సదరు యువతి, మరో వాహనంలో కొందరు యువకులు ఉన్నట్లు సమాచారం. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పటమట పోలీసులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులను చూడగానే రోహిత్ వాహనాన్ని వదిలి పరారవ్వగా బొల్లా ఓమ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ప్రాణనష్టం జరగలేదని, పరారీలో ఉన్న రోహిత్ కోసం గాలిస్తున్నామని సీఐ పవన్ కిషోర్ తెలిపారు. ఈ వ్యవహారంపై పటమట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రశంసా పత్రం అందజేసిన కలెక్టర్



**టీ మీడియా ,మే 22, పెబ్బేరు :** పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన చింతకాయల బాలమ్మ కీ శే కృష్ణయ్యల ఇద్దరు కూతుళ్లు వనపర్తి విజ్ఞాన్ కాలేజీ లో చదువుకుంటున్నారు సి భవాని ఎం పి సి 993/1000 ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో చింతకాయల దివ్య 986/1000 ఎంపీసీ లో మంచి మార్కులు సాధించారు వీరికి విద్యా వారోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు అయితే పిల్లల చిన్న వయసు లోనే తండ్రి కృష్ణయ్య ఆక్సిడెంట్లో మరణించారు తల్లి ఐన బాలమ్మ ఒంటి చేత్తో ముగ్గురు సంతానాన్ని పెంచి పోషించింది రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం పిల్లలను అంత శ్రద్ధగా చదివించిన మాతృ మూర్తి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# సుబ్బంపేట సరిహద్దుల్లో చిరుత సంచారం

- పాదముద్రలు గుర్తించిన అటవీ శాఖ
- ఎఫ్డిఓ జి దలియా




**టీ మీడియా, మే22, ములుగు బ్యూరో:**ములుగు జిల్లా వెంకటాపురం ,చర్ల మండల పరిధిలోని ఎదిర గుట్టలు , యాకన్నగూడెం, సుబ్బంపేట అటవీ ప్రాంతాల సరిహద్దుల్లో చిరుత సంచారం ఉన్నట్లు వచ్చిన సమాచారం నేపథ్యంలో అటవీ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించగా, చిరుతకు సంబంధించిన అనుమానాస్పద పాదముద్రలు గుర్తించబడ్డాయి. చిరుత సమీప అటవీ ప్రాంతాల వైపు కదులుతున్నట్లు భావిస్తూ వెంకటాపురం , చర్ల అటవీ విభాగం సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.గ్రామస్థులు అడవి అంచు ప్రాంతాల్లో పశువులు, గొర్రెల మేపుదలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. మహిళలు, పిల్లలు సాయంత్రం, రాత్రి వేళల్లో ఒంటరిగా సంచరించవద్దని విజ్ఞప్తి చేశారు చిరుత కనిపించిన పక్షంలో దానిని హాని చేయకుండా వెంటనే అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించలని. వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం ఉల్లంఘనలకు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయనీ ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ జి దలియా తెలిపేరు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జై సింగ్, బీట్ ఆఫీసర్ లాలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్

- ఎర్రటి ఎండలో 4గంటల పాటు రైతులు రోడ్డుపై బైఠాయింపు



**టీ మీడియా, మే 22, వనపర్తి బ్యూరో :** ఉమ్మడి గోపాల్ పేట రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన వరి,మక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని దాదాపు 4గంటల పాటు ఎర్రటి ఎండలో ధాన్యం రోడ్డుపై పారబోసి ధర్నాకి దిగారు. ధాన్యాన్ని తరుగు లేకుండా తడిసిన ధాన్యాని కూడా ప్రతి గింజతో సహా కొనుగోలు చేయాలని డిమాండ్.రైతులకు సంఘీభావం తెలిపిన జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ రైతులు ఉసురు పోసుకున్న రేవంత్ ప్రభుత్వం ఆగం కాక తప్పదు జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల కన్నీటితో తమ పంట తగలబెట్టుకుంటే ప్రభుత్వంలో చలనం లేదని విమర్శించారు.అకాల వర్షాలతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీళ్ల పాలు అవుతుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సహించరానిది అని దుయ్యబట్టారు.జిల్లా కలెక్టర్ వచ్చి మాకు హామీ ఇచ్చేదాకా ధర్నా విరమించమని రైతులు పట్టు బట్టారు. రైతుల ధర్నాకు అశోక్ చివరిదాకా ఉండి సంఘీభాం తెలిపారు. ఈ కార్యక్రమములో రమేష్ మాజీ సర్పంచ్, చంద్రశేఖర్, మన్నే నాయక్, రాజేష్, నరసింహ,తదితరులు ఉన్నారు.

# రైలులో మృతదేహంపై వీడిన మిస్టరీ..

- కుమార్తెను హత్య చేసిన తండ్రి



**టి మీడియా ,మే 22 ,లక్నో:** రైలు స్లీపర్ కోచ్‌లో వదిలేసిన పెట్టెలోని యువతి మృతదేహం మిస్టరీని పోలీసులు ఛేదించారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించారు. ఒక యువకుడితో సంబంధం నేపథ్యంలో కుమార్తెను ఆమె తండ్రి హత్య చేసినట్లు నిర్ధారించారు. మే 17న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని గోమతి నగర్ స్టేషన్‌లో ప్రయాణాన్ని ముగించిన ఎక్స్‌ప్రెస్ రైలు స్లీపర్ కోచ్‌లో వదిలేసిన ఇనుప పెట్టె, ఒక బ్యాగ్‌ను క్లీనింగ్ సిబ్బంది గుర్తించారు. రక్తం మరకలు ఉండటంతో అనుమానించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇనుప పెట్టె తాళం పగులగొట్టి చూడగా మహిళ మొండెం అందులో ఉన్నది. కాళ్లు, చేతుల భాగాలు మరో సంచిలో ఉన్నాయి. కాగా, ఆ రైలు ప్రయాణించిన స్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజ్‌ను రైల్వే పోలీసులు పరిశీలించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు నిందితులను గుర్తించారు. మృతురాలైన 15 ఏళ్ల షబ్బాను ఆమె తండ్రి తన బంధువులతో కలిసి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. కుషినగర్‌కు చెందిన బిగ్గన్ అన్సారీ, అతడి సోదరి నూర్జహాన్, బావ ముజిబుల్లాను అరెస్ట్ చేశారు. వారిని ప్రశ్నించి హత్యా వివరాలను పోలీసులు తెలుసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. మరో వర్గం అబ్బాయితో కుమార్తె షబ్బా ఫోన్‌లో మాట్లాడటాన్ని తండ్రి అన్సారీ గమనించాడు. ఆమెను హెచ్చరించినా అతడితో సంబంధాన్ని కొనసాగించింది. ఈ నేపథ్యంలో ఇంటి నుంచి వెళ్లిపోయిన ఇద్దరు కుమార్తెల మాదిరిగా చిన్న కుమార్తె షబ్బా కూడా చేస్తుందని అన్సారీ అనుమానించాడు. సమాజంలో గౌరవాన్ని కోల్పోతానన్న భయంతో ఆమె హత్యకు కుట్ర పన్నాడు. తన భార్య, ఇద్దరు కుమారులను బంధువుల ఇంటికి పంపాడు.కాగా, మే 16న సోదరి నూర్జహాన్, బావ ముజిబుల్లాతో కలిసి కూతురు షబ్బాను తండ్రి అన్సారీ హత్య చేశాడని పోలీస్ అధికారి తెలిపారు. ఆ తర్వాత మృతదేహాన్ని ముక్కలుగా నరికి తలను గ్రామ చెరువులో పడేసినట్లు చెప్పారు. మొండెంను ఇనుప పెట్టెలో, నరికిన కాళ్లు , చేతులను మరో సంచిలో ప్యాక్ చేశారని వివరించారు.ఆ తర్వాత ముగ్గురూ కలిసి ఆ పెట్టె, సంచితో సహా ఇంటి నుంచి 4 కిలోమీటర్ల దూరం ప్రయాణించి కుషినగర్‌లోని తమ్కుహి రోడ్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారని పోలీస్ అధికారి తెలిపారు. ఎక్స్‌ప్రెస్ రైలులోని స్లీపర్ కోచ్‌లోకి ఎక్కి పెట్టె, సంచిని ఒక బెర్త్ కింద వదిలేసినట్లు చెప్పారు. అనుమానం రాకుండా పక్కనే ఉన్న ఏసీ కోచ్ నుంచి వారు దిగినట్లు వివరించారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# హీరా గ్రూప్ ఎండీ నౌహీరా షేక్ అరెస్ట్



**టీ మీడియా , మే 22, న్యూఢిల్లీ:** హైదరాబాద్‌లోని హీరా గ్రూప్కు సంబంధించిన పెట్టుబడుల మోసం ఆరోపణల కేసులో ప్రధాన నిందితురాలైన నౌహేరా షేక్‌నుగురుగ్రామ్‌లో అరెస్టు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, హర్యానా పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఒక ఆపరేషన్‌లో గురువారం నాడు షేక్ అరెస్టు అయ్యారు. నకిలీ పత్రాలను ఉపయోగించి, ఒక కల్పిత గుర్తింపుతో ఆమె నగరంలో నివసిస్తున్నారని అధికారులు తెలిపారు. ఆ మహిళను శుక్రవారం హైదరాబాద్‌కు తరలించి, ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభమైంది. ఈ దర్యాప్తు సందర్భంగా, షేక్, ఆమె అనుచరులు పెట్టుబడిదారులకు దాదాపు 36 శాతం వార్షిక రాబడిని ఇస్తామని హామీ ఇచ్చి, వారి నుండి రూ.3,000 కోట్లకు పైగా వసూలు చేశారని ఆ సంస్థ ఆరోపించింది. వాగ్దానం చేసిన రాబడులను ఎన్నడూ తిరిగి చెల్లించలేదని, అలాగే యూఏఈ, సౌదీ అరేబియా, ఇతర మధ్యప్రాచ్య దేశాలలో నివసిస్తున్న ఎన్నారైల నుండి కూడా నిధులు వసూలు చేశారని దర్యాప్తు అధికారులు ఆరోపించారు. ఈడీ ప్రకారం, హీరా గ్రూప్‌కు నిజమైన వ్యాపార కార్యకలాపాలు లేవు, పెట్టుబడిదారుల డబ్బును చరాచర ఆస్తులను కొనుగోలు చేయడానికి ఉపయోగించే ముందు వ్యక్తిగత ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కోర్టు ఆదేశం ఉన్నప్పటికీ షేక్ పరారీలోనే ఉన్నారని ఆరోపణలు రావడంతో, హైదరాబాద్‌లోని ఒక ప్రత్యేక కోర్టు మే 7, 2026న ఆమెపై బెయిల్ రహిత వారెంటును జారీ చేసింది.

# మహారాష్ట్రలో దారుణం

- పెద్దపులి దాడిలో నలుగురు మహిళలు మృతి



**టీ మీడియా , మే 22, ముంబై:** మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. సిందేవాహి తాలూకా పరిధిలోని గుంజేవాహి-పవన్‌పార్ ప్రాంతంలో పులి దాడిలోనలుగురు మహిళలు మరణించడం ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపింది. విదర్భ ప్రాంతంలోని చంద్రపూర్ జిల్లాలో తడోబా-అంధారి టైగర్ రిజర్వ్ ఉన్న విషయం తెలిసిందే. ఈ జిల్లాలో మానవ-వన్యప్రాణి సంఘర్షణకు సంబంధించిన అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయి.ప్రాథమిక సమాచారం ప్రకారం, 13 మంది మహిళలు టేకు ఆకులను సేకరించడానికి అడవిలోకి వెళ్లగా, ఆ ప్రాంతంలోనే దాగి ఉన్న ఒక పులి వారిపై ఒక్కసారిగా దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మహిళలు మరణించారని అధికారులు తెలిపారు. ఈ ఘటన అటవీ ప్రాంతంలోని గ్రామస్తులలో భయాందోళనలు రేకెత్తించగా, అటవీ శాఖ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని తదుపరి విచారణను ప్రారంభించాయి. ఇటీవలి సంవత్సరాలలో మానవ వన్యప్రాణి సంఘర్షణకు సంబంధించిన పలు ఘటనలు చోటుచేసుకున్న ఈ ప్రాంతంలో, అధికారులు పులుల సంచారాన్ని కూడా పర్యవేక్షిస్తున్నారు. మహారాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. మహిళలు మృతి చెందడంతో చంద్రపూర్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

# భూ సమస్యల పరిష్కారానికి పదిరోజులే గడువు.!

- మంత్రి జూపల్లి కృష్ణారావు



**టీ మీడియా , మే 22, నాగర్ కర్నూల్:** జిల్లాలోని రైతుల భూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలనుపదిరోజుల్లో పరిష్కరించాలని స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారి వరకు వారి వారి స్థాయిలోని పెండింగ్ ఫైల్స్ వెంటనే పూర్తి చేయాలని పది రోజుల్లో పూర్తి చేయని వాటిని పూర్తి చేసేంత వరకూ రాత్రింబవళ్ళు పని చేసైనా పూర్తి చేయాల్సిందేనన్నారు.గడువు అనంతరం కూడా సమస్యలు కొనసాగితే పూర్తి అయ్యేంతవరకు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలను రోజుల తరబడి కార్యాలయానికి తిప్పుకోవడం సరి కాదన్నారు. ఆదాయం పైన దృష్టి సారించడం కాకుండా ప్రజలకు సేవ చేవా చేసామన్నా ఆత్మ సంతృప్తి పొందాలని అధికారులకు చురకలు అంటించారు. ప్రజలకు సేవ చేసినప్పుడే ప్రజా పాలనకు సార్ధకత లభిస్తుందాన్నారు.

# వారి పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా?'

- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



**టీ మీడియా , మే 22, ఢిల్లీ బ్యూరో :** రిజర్వేషన్ల అంశంపై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ అధికారులుగా ఉన్న పిల్లలకు వీటి అవసరం ఏంటని ప్రశ్నించింది. ఈ మేరకు జస్టిస్ బి.వి. నాగారత్న, జస్టిస్? ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. వెనకబడిన తరగతుల్లోని సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన వర్గాలకు (క్రీమీలేయర్) రిజర్వేషన్ ప్రయోజనాలకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్‌లు సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నారు. ఇలా ఒక స్థాయికి చేరుకున్న వ్యక్తులను మినహాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. కానీ, మీరు మాత్రం ఆ మినహాయింపుల్ని ప్రశ్నిస్తున్నారు. ఇది కూడా దృష్టిలో పెట్టుకోవాల్సిన అంశం. విద్యా, ఆర్థికంగా సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు కూడా మళ్లీ తమ పిల్లలకు రిజర్వేషన్లు కోరుతున్నారు. ఇలాగే కొనసాగితే రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేము. తల్లిదండ్రులు ఉన్నత స్థాయికి చేరిన తర్వాత పిల్లల పరిస్థితి కూడా మారిపోతుంది. రిజర్వేషన్ల అమలులో సమతుల్యత అవసరం" అని ఆ పిటిషన్ విచారణలో భాగంగా జస్టిస్ నాగరత్న అన్నారు.రిజర్వేషన్ల ద్వారా లబ్ధి పొంది సామాజిక, ఆర్థిక సాధికారిత తర్వాత తమ కుటుంబంలోని తర్వాతి తరానికి అదే రిజర్వేషన్ పొందే విషయంలో ఎవరికి వారు పునఃపరిశీలించుకోవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కృషి చేస్తా మంత్రి సీతక్క



**టీ మీడియా, మే22, ములుగు బ్యూరో :** ములుగు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన టి యు డబ్ల్యూ జె. ఐజేయు యూనియన్ కార్యవర్గం మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి, మెమొంటో అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో జర్నలిస్టులు ఐకమత్యంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జర్నలిస్టులో సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇళ్ల స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే మంచి శుభవార్త వెలువడనుందని తెలిపారు. అనంతరం జర్నలిస్టులకు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ,ఎస్పీ లను మర్యాద పూర్వకంగా కలిసి మెమంటో అందించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ అహ్మద్, కార్యదర్శి చిదురాల వాసు,ఉపాధ్యక్షులు బిక్కనూరి సుమన్,చింతల దేవేందర్, ఆలుగొండ రమేష్ .ఎనగందుల శంకర్ . సునర్కాని శ్యామ్. మల్లేష్. హబీబ్ ఖాన్ కొత్తగట్టు నరసింహచారి. జంపాల శ్యామ్. నాయకపు రాజు సుంకరి సంపత్ రావు, గాదె సుమన్ వివిధ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ మంత్రివర్గంలోకి
# వీసీకే, ఐయూఎంఎల్

- తమిళనాడులో కీలక పరిణామం



**టీ మీడియా , మే 22, చెన్నై:** ఐయూఎంఎల్), వీసీకే పార్టీలకు చెందిన శాసనసభ్యులు ఏ.ఎం. షాజహాన్, వన్ని అరసు శుక్రవారం నాడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్చేతుల మీదుగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్ నేతృత్వంలోని నూతన ప్రభుత్వంలో ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయడంతో, ప్రస్తుత అధికార కూటమిలోని మిత్రపక్షాల సంఖ్య నాలుగుకు చేరింది.ఇది తమిళనాడులో కూటమి రాజకీయాల స్వరూపాన్ని పూర్తిగా మార్చివేస్తున్న సంకీర్ణ ప్రభుత్వ పాలనకు నిదర్శనంగా నిలుస్తోంది. తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికల వరకు మిత్రపక్షాలుగా కొనసాగే ఈ రెండు పార్టీలను ఉద్దేశించి, నాయకుడు. రాజా చేసిన ఒక వ్యంగ్య వ్యాఖ్యలు నడుమ షాజహాన్, వన్ని అరసు ఇద్దరూ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాడు తన మంత్రివర్గంలోకి 23 మంది మంత్రులను చేర్చుకోవడం ద్వారా ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ 1952 తర్వాత రాష్ట్రంలోనే మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా ఆయన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు సభ్యులు ఎస్. రాజేష్‌కుమార్, పి. విశ్వనాథన్ లకు మంత్రి పదవులు కేటాయించడంతో పాటు, తన సొంత పార్టీ అయిన 'తమిళగ వెట్రి కజగం' నుండి ముగ్గురు మహిళలతో సహా, తొలిసారిగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన 21 మందిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 1952లో కామన్వెల్ పార్టీతో సహా కొన్ని పార్టీలతో పొత్తు పెట్టుకుని, సి. రాజగోపాలాచారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి, తమిళనాడు నిరంతరం ఏకపార్టీ పాలనలోనే కొనసాగుతోంది. పార్టీలు ఎన్నికల్లో వంతులవారీగా విజయం సాధిస్తూ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలాన్ని సమకూర్చుకుంటూ వస్తున్నాయి.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి



**టీ మీడియా, మే22, ములుగు బ్యూరో :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం రెగ పిడుగయ్య, వయసు (62),వృత్తి కూలి, గ్రామం పాలెం, మృతుడైనా రెగ పిడుగయ్య అను అతడు తన కుటుంబ సభ్యులను చూడటానికి బర్రె బొంద గ్రామానికి వెళ్ళాడు. అక్కడినుండి బయలు దేరి పాలెం గ్రామానికి నడుచుకుంటూ వెళ్ళాడు. అలుబాక గ్రామ శివారులో వెంకటాపురం వెళ్లే రోడ్డు ప్రధాన రహదారి పై గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తీవ్ర గాయాలు కావడంతో మృతుడు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. 11 :00 గంటల సమయంలో స్థానికులు మృత దేహం చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులకు తెలిసినసమాచారం మేరకు మృతుని కుమార్తె వాసం పార్వతి పిర్యాదు మేరకు స్థానిక స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై. కె తిరుపతి రావు తెలిపారు.

# ముంచుకొస్తున్న నైరుతి

- ఏపీ, తెలంగాణలో వర్షాలు

**మీడియా, మే 22,ఢిల్లీ బ్యూరో :**ఏపీ, తెలంగాణకు వాతావరణశాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే మూడు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని తెలిపింది. రాబోయే 2-3 రోజులలో నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కొమరిన్ ప్రాంతం, నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలోని మిగిలిన భాగాలతో పాటు తూర్పు-మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలలోకి మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని స్పష్టం చేసింది. ఇక గురువారం తూర్పు ఉత్తరప్రదేశ్ నుండి ఒడిస్సా కోస్తా తీరం వరకు కొనసాగిన ద్రోణి.. ఈరోజు వాయువ్య ఉత్తరప్రదేశ్ నుండి తూర్పు ఉత్తర ప్రదేశ్ ఛత్తీస్గడ్ మీదుగా అంతర్గత ఒడిస్సా ప్రాంతంలో కొనసాగుతోంది. సగటు సముద్ర మట్టం నుండి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది.

### తెలంగాణకు కూల్ న్యూస్

ఇక మధ్య బంగాళాఖాతం, నైరుతి బంగాళాఖాతం మీదుగా తమిళనాడు వరకు కొనసాగిన ద్రోణి ఈరోజు బలహీనపడింది. వీటి ప్రభావంతో ఈరోజు, రేపు తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. రాష్ట్రంలో రానున్న రెండు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు ఇంచుమించు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఇక శుక్రవారం తెలంగాణలోని కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావణ కేంద్రం పేర్కొంది.

### ఏపీకి వర్షసూచన

ఉపరితల ద్రోణి ప్రభావంతో ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో నేడు, రేపు పలు జిల్లాల్లో ఉరుములతో కూడిన జల్లులకు అవకాశముంది. తీవ్ర వడగాలులు ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది . రాత్రిపూట వెచ్చగా ఉండే అవకాశం ఉన్నది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకట లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. దక్షిణ కోస్తా, రాయలసీమలో కూడా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గరిష్టంగా గంటకు 40-50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.

# బెంగాల్‌లో భారీ సంఖ్యలో బాంబులు గుర్తింపు..

- -స్థానికుల్లో భయాందోళన

**టీ మీడియా, మే 21, కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో భారీ సంఖ్యలో నాటు బాంబులను స్థానికులు గుర్తించారు. ఒక తోటలో 31 బాంబులు పేర్చి ఉండటం చూసి భయాందోళన చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఆ ప్రాంతాన్ని సీజ్ చేశారు. బెంగాల్‌లోని బీర్‌భూమ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం కోట్ గ్రామం చెరువు గట్టు సమీపంలోని వెదురు తోట వద్ద 31 నాటు బాంబులు పేర్చి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. దీంతో ఆ ప్రాంతంలో భయాందోళనలు వ్యాపించాయి.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీస్ బలగాలు అక్కడకు చేరుకున్నాయి. ఆ ప్రాంతాన్ని సీజ్ చేశారు. తోటలో పేర్చి ఉంచిన 31 నాటు బాంబులను స్వాధీనం చేసుకున్నారు. వాటిని నిర్వీర్యం చేసేందుకు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌ను పిలిపించారు. ఈ బాంబులను ఎవరు, ఏ ఉద్దేశంతో నిల్వ చేశారో గుర్తించడానికి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే భారీ సంఖ్యలో బాంబులు కనిపించడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు.